GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 272 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 23-05-2024 | పేజీలు : 3

## కేసీఆర్ ను సన్మానించనున్న సీఎం రేవంత్ రెడ్డి



**టి మీడియా, మే 22, హైదరాబాద్:** తెలంగాణ వచ్చిన పదేండ్లకు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం రేవంత్ సర్కారుకు ప్రభుత్వపరంగా ఇదే తొలి పండుగ. దీంతో ధూమ్ ధామ్ గా వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అవతరణ దినోత్సవాన్ని పరేడ్ గ్రౌండ్ లో పదివేలమందితో ఘనంటా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లుచేయనుంది. రాష్ట్రం ఏర్పడిన పదేండ్లకు కాంగ్రెస్ పార్టీకి అవకాశం రావడంతో తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని ఘనంగా సన్మానించాలని ప్రభుత్వం నిర్ణంచింది. వేలాదిమంది ఉద్యమించినా, ప్రధాన ఉద్యమకారుడిగా, తెలంగాణ తెచ్చిన గొప్ప నాయకుడిగా, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు పేరు ఉంది. కాబట్టి తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు సోనియాతోపాటు కేసీఆర్ ను కూడా ఘనంగా సన్మానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆయనకు ఆహ్వానం పంపనున్నట్లు సమాచారం.

# హీటెక్కుతున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక



## అగ్ర నేతల పోటాపోటీ ప్రచారం

**టి మీడియా, మే 22,ఖమ్మంబ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు పార్లమెంట్ ఎన్నికల ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తుండగా, మరో ఎన్నికకు సిద్ధమయ్యారు ఓటర్లు. వరంగల్ -ఖమ్మం -నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక హీటెక్కిస్తోంది. ఈ ఉప ఎన్నికను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ప్రచారం హెూరెత్తుతోంది. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్, ఈసారి ఎలాగైనా పాగా వేయాలని కాంగ్రెస్ పట్టుదలతో వ్యవహరిస్తోంది. ఈ ఎన్నికల్లోనూ బలమైన ఓట్లు సాధించాలని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది. ప్రచారానికి ఇంకా మూడు రోజులే గడువు ఉండడంతో అభ్యర్థుల తరపున కీలక నేతలు రంగంలోకి దిగారు.

### రంగంలోకి అగ్ర నేతలు..

వరంగల్ -ఖమ్మం -నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 2021లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. అయితే గతేడాది డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిచారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. మొత్తం 52మంది అభ్యర్థులు బరిలో ఉండగా, కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేషరెడ్డి పోటీ చేస్తున్నారు. ఇప్పటికే అసెంబ్లీ నియోజకవర్గస్థాయిల్లో పట్టభద్రుల సమావేశాలు నిర్వహించారు. మార్నింగ్ వాక్‌లు, సోషల్ మీడియా, టీవీ ఛానళ్లతో పాటు, వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రచారాన్ని ఉధృతం చేశారు.ప్రచారానికి మూడు రోజులు గడువు మాత్రమే ఉండడంతో అభ్యర్థులతో పాటు వారి తరపున కీలక నేతలు కాంగ్రెస్ తరపున రాష్ట్ర మంత్రులు, బిజెపి తరపున కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, బీఆర్ఎస్ తరపున కేటీఆర్, హరీష్ రావు ఉమ్మడి జిల్లాల్లో ప్రచారాన్ని ఉధృతం చేశారు. మరోవైపున తెరవెనక తమ బలం, బలగాన్ని ఉపయోగించి పట్టభద్రుల ఓట్లు సాధించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు.

### పాగా వేసేందుకు కాంగ్రెస్

గత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తీన్మార్ మల్లన్న రెండో స్థానంలో నిలిచారు. దీంతో ఈ స్థానంలో ఎలాగైనా కాంగ్రెస్ జెండా ఎగరవేయాలనే లక్ష్యంతో తీన్మార్ మల్లన్నను పార్టీ అభ్యర్థిగా బరిలోకి దించింది. తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఉమ్మడి జిల్లాల మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, సీతక్క తోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కీలక నేతలు ప్రచారం సాగిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గస్థాయి పట్టభద్రుల సదస్సులను నిర్వహించారు మేధావి వర్గం, విద్యావంతులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు మల్లన్నను గెలిపించాలని కోరుతున్నారు. ఈ ఎన్నికల్లోనూ గెలిచి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుచుకుని తన ఆధిపత్యాన్ని చాటాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. దీంతో తమ గెలుపు సులభమని పార్టీ ముఖ్యనేతలు చెబుతున్నారు.

### సిట్టింగ్ కాపాడుకునేందుకు బీఆర్ఎస్

పట్టభద్రుల నియోజక వర్గం ఏర్పాటైనప్పటినుంచి వరుసగా గెలుస్తూ వచ్చిన బీఆర్ఎస్ ఈ ఎన్నికలోనూ సీటును నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. ఇప్పటికే అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కీలక నేతలను ఇన్ చార్జీలుగా పార్టీ అధిష్టానం నియమించింది. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఈ స్థానం నుంచి రెండు పర్యాయాలు పోటీచేయడంతో ఆయనకున్న విస్తృత సంబంధాలు, అనుభవం ఇక్కడ అభ్యర్థికి దోహదపడుతాయని భావిస్తున్నారు. ఈ సీటును దక్కించుకోవడం ద్వారా ప్రశ్నించే ప్రతిపక్షంగా తాము పనిచేస్తామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.

బలమైన ఓటు బ్యాంకు కోసం బీజేపీ%ా

%పట్టభద్రుల ఎమ్మెల్సీ సీటును గెలవాలనే లక్ష్యంతో బీజేపీ అగ్రనేతలు ప్రచార పర్వంలోకి దిగారు. కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, బీజేపీ నేత ఈటెల రాజేందర్ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గెలుపునకు శ్రమిస్తున్నారు. రాష్ట్రంలో బీజేపీ బలపడిందని, పార్లమెంటు ఎన్నికల్లో తమదే పైచేయిగా చెబుతున్న బీజేపీ.. పట్టభద్రుల ఆదరణ కూడా తమకే ఉందని నిరూపించే సంకల్పంతో కాషాయం నేతలు ప్రయత్నిస్తున్నారు. గ్రాడ్యుయేట్స్‌ను తమ వైపు తిప్పుకునేందుకు కిషన్‌రెడ్డి.. వరంగల్, యాదాద్రి జిల్లాలో ప్రచారం చేశారు. ప్రత్యర్థులకంటే మెరుగ్గా పోరాడి మొదటి ప్రాధాన్యత ఓట్లు సాధించాలనే పట్టుదలతో బీజేపీ నాయకులు ప్రచారం సాగిస్తున్నారు. పట్టభద్రులస్థానంలో తమ అభ్యర్థి ప్రేమేందర్‌ను గెలిపించాలని కోరుతున్నారు.ఈ ఉపఎన్నిక మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారడంతో పోరు ఆసక్తికరంగా మారింది. పోలింగ్ తేదీ సమీపిస్తుందడంతో అగ్రనేతలు ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. అయితే పట్టభద్రులు ఎవరికి పట్టం కడతారో చూడాలి.

## కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎంను కలుస్తా..

### -తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



**టి మీడియా, మే 22,తిరుమల:**ఆంధ్రప్రదేశ్లో ఏర్పడబోయే నూతన ప్రభుత్వ సహకారంతో, ఉభయ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధించేలా తన వంతు కృషి చేస్తానని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎంను కలుస్తానన్నారు రేవంత్ రెడ్డి. మే 22 బుధవారం తిరుమల శ్రీవారిని రేవంత్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాల్సి అవసరం ఉందన్నారు. సకాలంలో వర్షాలు కురిసి.. కరువు పరిస్థితులు తొలగిపోవాలని శ్రీవారిని కోరుకున్నానని తెలిపారు. తెలంగాణ నుంచి వచ్చే భక్తుల కోసం తిరుమలలో ప్రభుత్వం తరపున సత్రం, కల్యాణ మండపం నిర్మిస్తామని సీఎం రేవంత్ వెల్లడించారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, ఆయన తిరుమల దర్శనానికి రావడం ఇదే తొలిసారి. తన కుటుంబం కలిసి సీఎం రేవంత్ మొక్కు తీర్చుకున్నారు. కొండపై మనవడి పుట్టు వెంట్రుకలు తీశారు. రేవంత్ రెడ్డికి శ్రీవారి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి శేష వసంత సత్కరించారు. శ్రీవారి జ్ఞాపికను అందజేశారు.ఇక తిరుమలలో తెలంగాణ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు సీఎం. రాష్ట్ర ప్రభుత్వం తరపున కళ్యాణ మండపం, వసతి గృహం ఏర్పాటుకు, నూతన ప్రభుత్వ సహకారం తీసుకుంటామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం అనుకూలించి, రైతాంగం సస్యశ్యామలం కావాలని కోరారు.

# కరువు సీమలో నకిలీ ప(క)త్తి

- అరువుపైనా ఇస్తారు
- అధికారులు కుమ్మక్కైనట్లు ఆరోపణలు



**టి మీడియా, మే 22,కర్నూలు ప్రతినిధి** :కరువు నేలపై నకిలీ విత్తనాలు పత్తి రైతుల మెడపై కత్తిలా మారుతున్నాయి. ఖరీఫ్ సాగు ప్రారంభానికి ఇంకా సమయం ఉన్నా ఇప్పటికే మార్కెట్లో నకిలీ పత్తి విత్తనాల విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. యుఎస్, కావేరి, 609, ఆధ్యా, భౌన్సర్, గాయిత్రి గోల్డ్, వేద, జాదూ, నందిని, శక్తి ప్లస్, సదానంద తదితర రకాల పేరుతో వీటిని విక్రయిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు కేంద్రంగా రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు కూడా ఈ నకిలీ విత్తనాలు సరఫరా అవుతున్నాయి. విక్రయాలు సాగించే దళారులతో వ్యవసాయ శాఖలోని కొందరు కీలక అధికారులు కుమ్మక్కైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పత్తి సాధారణ సాగు ఆరు లక్షల ఎకరాలు. గతేడాది 6.25 లక్షల ఎకరాల్లో సాగైంది. ఈ ఏడాది సాగు లక్ష్యం రూ.6.50 లక్షల ఎకరాలు. సాగు పెరుగుతున్నా నకిలీ విత్తనాలపై అధికారులు దృష్టి సారించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నకిలీ విత్తనాల విక్రేతలకు కొందరి రాజకీయ నాయకుల అండదండలు ఉన్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మిగనూరు, ఆదోని, కోడుమూరు, పత్తికొండ, తుగ్గలి, గూడూరు, సి.బెళగల్, మంత్రాలయం ప్రాంతాల్లో యథేచ్ఛగా నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్నారు. వీటిని కొనుగోలు చేసి దిగుబడి రాక పత్తి రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. ఎలాంటి అనుమతులూ లేకున్నా పట్టణాల్లో వివిధ పేర్లతో ఉన్న ప్యాకెట్లలో, గ్రామాల్లో లూజు విత్తనాల పేరుతో ఈ విక్రయాలు సాగుతున్నాయి. తక్కువ ధరతో నాణ్యమైన దిగుబడి వస్తుందంటూ రైతులకు ఆశ చూపుతున్నారు. మార్కెట్లో 400 గ్రాముల పత్తి విత్తనాల ప్యాకెట్ రూ.800 నుంచి రూ.వెయ్యి ఉంటే, నకిలీ విత్తనాలను కిలో రూ.700 నుంచి రూ.900కు విక్రయిస్తున్నారు. దిగుబడి సరిగ్గా రాకపోతే డబ్బు వెనక్కి ఇస్తామని కూడా నమ్మబలుకుతున్నారు. కొన్న విత్తనాలకు రశీదులు మాత్రం ఇవ్వడం లేదు. నకిలీ విత్తనాల వల్ల మోసపోయామని తెలుసుకున్న రైతులు విక్రయదారులను ప్రశ్నిస్తే భూమి సరిగ్గా లేదనో, నీరు సరిగ్గా అందలేదనో సాకులు చెబుతుండడం షరా మామూలుగా మారింది. జిల్లాలో కొన్నేళ్లుగా ఇదే తంతు సాగుతున్నా అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. 2021 ఖరీఫ్‌లో కావేరీ జాదు విత్తనాల వల్ల 18 మండలాలకు చెందిన 1,899 మంది రైతులు నష్టపోయారు. 2022లో నష్టపోయిన వారు సుమారు 1,500, 2023 నష్టపోయిన వారు కూడా అంతే సంఖ్యలో ఉంటారని అంచనా. వీరికి కంపెనీల నుంచి ఎటువంటి నష్టపరిహారమూ అందలేదు.

అరువుపైనా ఇస్తారు..

నకిలీ విత్తనాలను అరువుపై కూడా విక్రయిస్తున్నారు. అప్పుకు ప్రాంసరీ నోటు రాయించుకుంటున్నారు. పంట చేతికి రాక నష్టాల్లో కూరుకుపోయినా రైతు నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. నకిలీ వ్యవహారంతో రైతులు అప్పుల పాలవుతున్నారు.

## పోలీసులకు చిక్కిన ఉగ్రవాదులు..!

**టి మీడియా, మే 22,అహ్మదాబాద్** :విమానాశ్రయంలో నలుగురు ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు అరెస్టు అయ్యారు. నలుగురిని విచారించేందుకు శ్రీలంక పోలీసు అధికారులు సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ నేతృత్వంలో ఓ బృందాన్ని ఏర్పాటు చేశారు. పక్కా సమాచారం మేరకు గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ నలుగురిని అరెస్టు చేసింది. నిషేధిత ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆదేశాల మేరకు వీరు ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహించేందుకు భారత్‌కు వచ్చినట్లు పోలీస్ వర్గాలు పేర్కొన్నాయి. అరెస్టయిన నలుగురు నిందితులు పాకిస్థాన్‌లో నివసిస్తున్న శ్రీలంక నాయకుడి వద్ద పనిచేస్తున్న ఐఎస్ సభ్యులని తెలిపాయి. ఈ కేసును దర్యాప్తు చేసేందుకు సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ దేశ్‌బంధు తెన్నకోన్ ఆధ్వర్యంలో బృందాన్ని నియమించినట్లు పోలీసు అధికార ప్రతినిధి, సీనియర్ సూపరింటెండెంట్ నిహాల్ తాల్దువా తెలిపారు. ఈ దర్యాప్తులో వారు నిఘా సంస్థలతో సమన్వయం చేసుకుంటారన్నారు. ఈ విషయాన్ని, పరిణామాలను తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. భారత అధికారులతో సైతం చర్చలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఫిబ్రవరి నుంచి ఈ నలుగురు వ్యక్తులు పాక్‌లో నివసిస్తున్న ఐఎస్ఐఎస్ నాయకుడైన అబు అనే వ్యక్తితో పరిచయం ఉందని గుజరాత్ డీజీపీ వికాష్ సహాయ్ పేర్కొన్నారు.



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెం

నాగర్‌కర్నూల్ జిల్లా

**విత్తన మేళా**

స్థలం : ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెం

తేది : 24-05-2024

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెం నందు ఈ క్రింద తెలిపిన విత్తనాలు విక్రయానికి అందుబాటులో ఉన్నాయి.

| క్రమ సం. | పంట | రకం | ప్యాకింగ్ సైజ్ | ధర రూ॥ |
|---|---|---|---|---|
| 1. | వరి | RNR - 15048 (తెలంగాణ సోన) | 15 Kg | 750/- |
| 2. | వరి | KNM - 1638 (కూనారం వరి - 2) | 20 Kg | 960/- |
| 3. | కంది | PRG - 176 (ఉజ్వల) | 3 Kg | 450/- |
| 4. | ఉలవలు | పాలెం - 1 | 4 Kg | 440/- |
| 5. | మినుములు | MBG - 1070 | 6 Kg | 900/- |
| 6. | పెసర | MGG - 385 | 6 Kg | 840/- |
| 7. | ఆముదం | PCH - 111 | 2 Kg | 700/- |
| 8. | పచ్చజొన్న | PYPS - 2 (పాలెం పచ్చజొన్న - 1) | 3 Kg | 450/- |
| 9. | తెల్లజొన్న | CSV - 41 (తెలంగాణ జొన్న - 1) | 3 Kg | 270/- |
| 10. | రాగి | PRS - 38 (పాలెం రాగి - 38) | 2 Kg | 150/- |
| 11. | సజ్జ | PBH - 1625 (పాలెం సజ్జ - 1625) | 2 Kg | 200/- |
| 12. | కొర్ర | PKS - 22 | 2 Kg | 130/- |
| 13. | వేరుశనగ | TCGS - 1694 (విశిష్ట) | 30 Kg | 3,240/- |

మరిన్ని వివరాలకు క్రింద తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించగలరు.

వరి మరియు ఆముదం : 8885331799

జొన్న : 8978229445

కంది, మినుము, పెసర మరియు ఉలవలు : 6281121529

వేరుశనగ : 9705069580

చిరుధాన్యాలు : 8919409933

ఇట్లు

సహ పరిశోధన సంచాలకులు

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెం

# మాజీ సర్పంచులు ఆందోళన బాట

- గత ప్రభుత్వం ఒత్తిడితో బలవంతంగా పనులు
- పదవీకాలం ముగిసి ఐదు నెలలు
- బిల్లుల విషయంలో జాప్యం




**టి మీడియా, మే 22హైదరాబాద్:**మాజీ సర్పంచులు ఆందోళన బాటలి పడుతున్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వం ఒత్తిడితో బలవంతంగా పనులు చేయించిందని చెబుతున్నారు. బిల్లుల విషయంలో జాప్యం చేసి.. సర్పంచ్?గా పదవీకాలం ముగిసి ఐదు నెలలు గడుస్తున్న నిధులు మంజూరు చేయలేదంటున్నారు. దీంతో గద్యంతరం లేక మాజీ సర్పంచ్?లు పోరుబాటకి సిద్ధం అవుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పలు గ్రామ పంచాయతీలలో పెద్ద ఎత్తున పెండింగ్ బిల్లులు పేరుకు పోయాయి. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు హాడవుడిగా పనులు చేయించారంటున్నారు. అంతే కాకుండా గత ఐదేంళ్లలో చేసిన అభివృద్ధి పనులకి కూడ బిల్లులు సరిగా రాలేదని చెబుతున్నారు. అర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఇద్దరూ సర్పంచ్?లు అత్మహత్యలు చేసుకున్నారు. చాల మంది అప్పుల బాధలు భరించలేక ఆస్తులు అమ్ముకున్నారు. చిన్న చిన్న గ్రామ పంచాయతీలలో సిబ్బందికి జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదంటున్నారు. ఇప్పటికీ అరు నెలల నుండి మాజీ సర్పంచులు బిల్లుల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నామని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా నూతన ప్రభుత్వం దృష్టికి కూడ తీసుకెళ్లామన్నారు. స్మశానవాటికల నిర్మాణం, నూతన గ్రామ పంచాయతీల నిర్మాణం, ఇతర మౌళిక వసతుల కోసం నిధులు ఖర్చు చేశామని చెబుతున్నారు. అప్పుడు పనులు చేయడానికి కాంట్రాక్టర్?లు ఎవరూ ముందుకు రాకపోవడంతో సర్పంచులే పనులు చేసినట్లు తెలిపారు. ఇప్పటికీ పదిశాతం బిల్లులు కూడ మంజూరు కాలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అగష్టు నెలలో గ్రామ పంచాయతీకి ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం నుండి సంకేతాలు వస్తున్నాయి. అయితే పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తరువాతనే ఎన్నికలు నిర్వహించాలని మాజీ సర్పంచులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పెండింగ్ బిల్లులు కొత్త ప్రభుత్వానికి అదనపు భారంగా మారింది. మేజర్ గ్రామ పంచాయతీలతో పాటు మైనర్ గ్రామ పంచాయతీలలో కూడ ఎక్కడిక్కడ బిల్లులు పేరుకు పొయాయి. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి సక్రమంగా నిధులు కాకపోవడంతో ఇప్పుడు పాలనపైనా ప్రభావం చూపనుంది. మైనర్ గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య సిబ్బందికి కనీసం వేతనం ఇచ్చే అర్థిక పరిస్థితి కూడ లేదు. గ్రామపంచాయతీ నిధులు పెండింగ్?లో ఉండటంతో ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ క్రమంలో మాజీ సర్పంచులు కూడ మరింత ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సిద్దమవుతున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులని విడుదల చేయాలని మాజీ సర్పంచులు డిమాండ్ చేస్తున్నారు.

## సన్నవడ్ల పేరుతో సన్నాయి నొక్కులు

### -జిల్లా బి. ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్



**టీ మీడియా, మే 22, వనపర్తి బ్యూరో :** కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ బొగస్సా, వడ్లకు బోనస్ ఎగ్గోట్టేందుకు కుట్ర. సన్నవడ్ల పేరుతో సన్నాయి నొక్కులు అని నందిమల్ల. అశోక్ జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ ఆరోపించారు. రైతుల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ అదే రైతులను నట్టేటముంచిందని జిల్లా బి. ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ ఆరోపించారు.రైతు డిక్లరేషన్ పేరిట భారీ సభ పెట్టి ప్రియాంకా,రాహుల్ గాంధీల చేత రైతులకు మద్దతు ధరతో పాటు వరి ధాన్యంపై క్వింటాలుకు 500 బోనస్, మొక్క జొన్నకి 330,చేరుకుకు 830,మిర్చి పసుపు 550,పప్పు ధాన్యాలకు 350 మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి నేడు కాదు అంటూ రైతులను మోసం చేసింది అని దుయ్యబట్టారు. రైతు భరోసా క్రింద రెండు పంటలకు 15000వేలు ఇస్తామని చెప్పి కేవలం 5000ఇచ్చి 2500యెగ్గొట్టారని అశోక్ మండిపడ్డారు.కాబట్టివానాకాలం పంటకు ఇచ్చే 7500కలిపి జూన్ నాటికి 2500కలిపి మొత్తం 10000ఇవ్వాలని డిమాండ్ చేశారు.ధాన్యం కొనుగోలు లేక రైతుల విలవిల. ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బాధ్యతను కలెక్టర్లకు అప్పజెప్పి చేతులు దులుపుకున్నారు అన్నారు. ఆకాల వర్షాలకు ధాన్యం తడచి కొనుగోలు లేక రైతులు మానసికంగా, ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ధాన్యం కుప్ప మీద ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఇదే సమయానికి 66లక్షల టన్నుల వరిధాన్యాన్ని కొంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ కేవలం 36లక్షల టన్నుల దాన్యాని కొన్నదని వడ్ల కొనుగోలులో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.రైతులు ప్రయివేటులో అమ్ముకొని దళారుల చేతిలో మోసపోతున్నారని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా కుంటి సాకులు చెప్పకుండా తడిసిన ధాన్యంతో సహా 500బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలని నందిమల్ల.అశోక్డిమాండ్ చేశారు.ఈ పత్రికా సమావేశంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ రఘు వర్ధన్ రెడ్డి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి,మైనారిటీ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్,మండల యువత అధ్యక్షులు చిట్యాల.రాము, సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ వాల్మీకి పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆశీస్సులు

### - తీసుకున్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, మే 22, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం గుమ్మడం



తాండలో ముత్యాలమ్మ పండుగలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకొన్న డా జిల్లేల ఆదిత్య రెడ్డి ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్, ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి పెబ్బేర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గౌని కోదాండరాం రెడ్డి , పెబ్బేర్ సింగిల్ విండో చైర్మన్ తదనంతరం పెబ్బేరు మండల ఎస్టీ సెల్ నాయకులు రాజునాయక్ నివాసంలో ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ తోమాలపల్లి కృపాకర్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండి ముస్తాక్, ఈశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బిచ్చిపల్లి నాగరాజు గౌడ్,ఆశన్న నాయుడు , బున్యదిపురం నరేందర్, సురేందర్ రెడ్డి బుడిదపాడు గ్రామాధ్యక్షుడు తిరుపతయ్య గుర్రం గడ్డ రాజు రెడ్డి వెంకట్ రెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్, శివప్రసాద్ గౌడ్, రవికిరణ్, వెంకటేశ్వర్ రెడ్డి నరేందర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, టీ వరల్డ్ మహేష్ మిద్దె శ్రీకాంత్ సోప్పరి రమేష్,ఎం.డి ఆరిప్,దివాకర్ దిలీప్ నవీన్, ఎండి మాజీద్, రాంపురం బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపయోగంగా రైతు వేదికలు..

### - కోట్ల ప్రజాధనం వృధా

**టీ మీడియా, మే 22,అచ్చంపేట:**గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ రైతులకు వ్యవసాయ అధికారులకు సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవడానికి ముఖ్య ఉద్దేశంతో ప్రతి వ్యవసాయ క్లస్టర్లు రైతు వేదిక భవనాలు నిర్మాణం చేశారు. ఒక్కొక్క రైతు వేదిక భవనానికి రూ.30 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. జిల్లాలో 461 గ్రామపంచాయతీలు ఉన్నాయి 143 రైతు వేదిక భవనాలు నిర్మాణం చేశారు. నిర్వాహనకు నిధులు కేటాయించకపోవడంతో ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయి. రైతులకు ఉపయోగంలోకి రాకుండానే శిథిలావస్థకు చేరుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కోట్ల ప్రజాధనం వృధా ఖర్చు చేశారు. వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాగు పద్ధతులు , అధిక దిగుబడి వచ్చే అంశాల పైన చర్చ సమావేశాలు నిర్వహించుకునేందుకు, శాస్త్రవేత్తల ద్వారా ఎప్పటికప్పుడు రైతులకు వ్యవసాయ అధికారులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా సూచనలు సలహాలు ఇచ్చేందుకు అనుకూలంగా రైతుకు వేదిక భవనాలు నిర్మాణం చేశారు. నిర్మాణ కోసం నిధులు మంజూరు చేస్తే రైతులకు ఎంతో ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయి. గత కెసిఆర్ ప్రభుత్వం కొన్నాళ్లపాటు ప్రతి రైతు వేదిక నిర్వహణ కోసం నెలకు 9,000 మంజూరు చేసింది. త్రాగునీటి కోసం, స్టేషనరీ జిరాక్స్ పేపర్లు, విద్యుత్ బిల్లు, పారిశుధ్య నిర్వహణ, భవన మరమ్మతులకు ఖర్చు చేసేవారు. గత ఏడాది నుంచి రైతు వేదికలకు నిర్వహణ నిధులు రావడం లేదు. ఏడాదిగా నిధులు రాకపోవడంతో స్థానికంగా ఉండే వ్యవసాయ అధికారులు తప్పనిసరి పరిస్థితుల్లో సొంత నిధులు ఖర్చు చేయవలసిన పరిస్థితులు ఉన్నాయని కొందరు వ్యవసాయ విస్తరణ అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతు వేదికలకు నిర్వహణకు నిధులు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.ప్రభుత్వ నిధులు విడుదల చేస్తే బాగుంటుంది. చంద్రశేఖర్ , జిల్లా వ్యవసాయ అధికారి నాగర్ కర్నూల్ జిల్లా. జిల్లాలో 143 రైతు వేదిక భవనాలు ఉన్నాయి. గత ఏడాది నుంచి ప్రభుత్వం నిర్వహణకు నిధులు విడుదల చేయడం లేదు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు సొంత డబ్బు ఖర్చు పెడుతున్న పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వము నిధులు మంజూరు చేస్తే రైతులకు చాలా ఉపయోగపడతాయి.

## ఆకాశాన్నంటిన మిర్చి, అల్లంవెల్లుల్లి ధరలు.

### - పచ్చళ్ల తయారీపై ప్రభావం



**టీ మీడియా, మే 22, నసురుల్లాబాద్ :**మార్కెట్ లో ఏ వస్తువు ధర చూసిన ఇరవై నుంచి ముప్పయి రూపాయలు ఎక్కువగానే అమ్ముతున్నారు. కొందరు కృత్రిమ కొరత సృష్టించి మరి రేట్లు పెంచేస్తున్నారు. బాన్సువాడ డివిజన్ పరిధిలోని బీర్కూర్ నస్రుల్లాబాద్ బాన్సువాడ తదితర మండలాల్లో నిత్యవసర వస్తువులు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటాయి. మామిడి కాత చేతికి అందడానికి తోడు వేసవి సెలవులు కావడంతో జనాలు పచ్చళ్లు చేసుకోవడంపై దృష్టి సారిస్తారు. మిర్చి, అల్లం, వెల్లుల్లి వంట నూనె ధరలు చుక్కలనంటుతుండంతో పచ్చడి చేసుకోవడానికి సాధారణ జనాలు జంకుతున్నారు. మామిడికాయ పచ్చడి చేసుకోవడానికి ప్రధానంగా అల్లం, వెల్లుల్లి, మిర్చి పొడి అవసరం. గత సంవత్సరం అల్లం, వెల్లుల్లి ధరలు కిలో రూ.100 నుంచి 120 వరకు ఉండగా, ప్రస్తుతం వెల్లుల్లి కిలో రూ.240, అల్లం నాణ్యమైనది రూ.140 చొప్పున విక్రయిస్తున్నారు. పచ్చళ్లకు వినియోగించే కారం పొడి కిలో రూ.600 వరకు ఉంది. నువ్వులు, ఆవాల ధరలు కూడా గతంలో కంటే పెరిగాయి. ఈ సంవత్సరం మామిడికాత ఆశాజనకంగా కాసినప్పటికీ, ఎండల తీవ్రత వల్ల మామిడి కాయలు దెబ్బతినడంతో నాణ్యమైన కాయలను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. బాన్సువాడ డివిజన్ పరిధిలోని గురువారం బాన్సువాడ, మంగళవారం బీర్కూర్, వర్ని, బుధవారం నసురుల్లాబాద్ లో భారీ సంత జరుగుతుంది. సంత మార్కెట్లో మామిడి పచ్చడి కాయలు సైజును బట్టి రూ.8 నుంచి 10 వరకు విక్రయిస్తున్నారు. వాటిని ముక్కలుగా చేసుకోవడానికి ఒక్కో కాయకు రూ.5 చొప్పున తీసుకుంటున్నారు. గుజ్జు కాయలు కిలో రూ.80 చొప్పున విక్రయిస్తున్నారు. ఎండాకాలంలో మామిడి కాయలతో పచ్చళ్లు చేసుకొని ఏడాది పాటు తినడానికి జనాలు ఆసక్తి చూపుతారు. ఈ సంవత్సరం పచ్చళ్లు తయారు చేసుకోవడానికి అవసరమైన అన్ని సరుకుల ధరలు చుక్కలనంటడంతో వాటి తయారీకి ప్రజలు భయపడుతున్నారు.

## బీడీ కార్మికుల మహిళలను వేధిస్తున్న టేకేదార్

### - కారానా ఎదుట మహిళల నిరసన



**%టీ మీడియా, మే 22, డిచ్ పల్లి:**ఇందల్ వాయి మండలం లోని ఇందల్ వాయి కేంద్రంలోని గ్రామంలో చార్బాయి కారా?నాకు సంబంధించిన టేకేదార్ మహిళల పట్ల దూషిస్తూ మహిళలను ఇబ్బందులకు గురి చేస్తూ బెదిరిస్తూ తాను చెప్పిందే వినాలంటూ బెదిరిస్తున్నారని మహిళలు ఆందోళన చెంది బుధవారం డిచ్ పల్లి మండల కేంద్రంలోని జాతీయ రహదారి 44 కు అనుకుని ఉన్న చార్ బాయి బీడీ సెంటర్ కార్యాలయాన్ని ముట్టడించారు. టేకేదార్ పైన యాజమాన్యం, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని మహిళలకు రక్షణ కల్పించాలని వారు కోరారు. మరోపక్క ఈ టేకేదారు ను తప్పించి వేరే వ్యక్తిని నియమించాలని కోరుతూ బీడీ సెంటర్ లో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.అంతకు ముందు బీడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన, ఆవేదన వ్యక్తం చేశారు.టెకెదర్ పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లావ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తామని మహిళలు హెచ్చరించారు.

## లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**టీ మీడియా, మే 22, వనపర్తి బ్యూరో :** వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న జయంతి ఉత్సవాల్లో బుధవారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయానికి రథం ఏర్పాటు చేసేందుకు సహకరించిన గ్రామస్తులను ఆయన శాలువాలతో సత్కరించారు. భక్తులతో కలిసి ఎమ్మెల్యే స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘనపురం మండల సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ యువ నాయకులు సాయి చరణ్ రెడ్డి గ్రామ నాయకులు నరేందర్ రెడ్డి ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్వోసి అందజేసిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**టీ మీడియా, మే 22, వనపర్తి బ్యూరో :** పెబ్బేరు మండలం బూడిదపాడు గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి హైదరాబాద్ హాస్పిటల్లో గుండె సంబంధిత శాస్త్ర చికిత్స కోసం 230000 /- రెండు లక్షల ముప్పై వేల రూ లను డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు వెంకట్ రాంరెడ్డికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గౌని కోదాండరాం రెడ్డి, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండి ముస్తాక్, ఈశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బిచ్చిపల్లి నాగరాజు గౌడ్,ఆశన్న నాయుడు , బున్యదిపురం నరేందర్, సురేందర్ రెడ్డి బుడిదపాడు గ్రామాధ్యక్షుడు తిరుపతయ్య గుర్రం గడ్డ రాజు రెడ్డి వెంకట్ రెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్, శివప్రసాద్ గౌడ్, రవికిరణ్, వెంకటేశ్వర్ రెడ్డి నరేందర్ రెడ్డి, టీ వరల్డ్ మహేష్ మిద్దె శ్రీకాంత్ సోప్పరి రమేష్,ఎం.డి ఆరిప్,దివాకర్ దిలీప్ నవీన్, ఎండి మాజీద్, రాంపురం బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయన్న



**టీ మీడియా ,మే 22 ,ఓదెల:**పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం, రూప్ నారాయణపేట గ్రామంలో, రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల, కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, విజయ రమణారావు,ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ఎల్లమ్మ తల్లి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైన్ షాప్ లో చోరీ

### -1.70 వేలు ఎత్తుకెళ్లిన వైనం



**టీ మీడియా, మే 22 ,ఓదెల:**పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో ఉన్న మల్లికార్జున వైన్ షాపులో మంగళవారం రాత్రి దాదాపు రెండు గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు వైన్ షాప్ కు వెనకాల ఉన్న దర్వాజా ద్వారా ప్రవేశించి అందులో కౌంటర్లో ఉన్న లక్ష డెబ్బై వేలు అపహరించారు అదేవిధంగా అదే రోజు ఒక రైతు తనకు ధాన్యం అమ్మిన డబ్బులు తన అకౌంట్ నుండి వైన్ షాప్ ఓనర్ అకౌంట్లకు లక్ష రూపాయలు ట్రాన్స్ఫర్ చేశారు షాపు మంగళవారం దాదాపు రెండు లక్షల 70 వేలు నడవడంతో రైతుకు ఇచ్చే లక్ష రూపాయలు తీసి ఒక కవర్లో పెట్టి ఉదయాన్నే రైతుకు ఇచ్చేందుకు పక్కకు పెట్టడంతో ఆ లక్ష రూపాయలు ముట్టకపోవడం విశేషం ఈ విషయం బుధవారం ఉదయాన్నే షాపు 10 గంటలకు ఓపెన్ చేసి చూడడంతో కౌంటర్లో వస్తువులు అన్ని చిందరవందరిగా ఉండడం చూసి చోరీ జరిగిందని అనుమానం వచ్చి చూడగా డబ్బులు లేకపోవడంతో వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయడంతో స్థానిక ఎస్సై అశోక్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు వైన్ షాప్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ దాదాపు మంగళవారం రాత్రి రెండు గంటల సమయంలో షాపు కు వెనకాల ఉన్న దర్వాజను గట్టిగా తోయడంతో దానికున్న బేడం ఓడిపోవడంతో అందులో నుండి ప్రవేశించాడని ఆ తలుపుకు అడ్డంగా చిన్న ఆల్ ఆల్ మర ఉంది దాన్ని పక్కకు తోసేసి లోపలికి ప్రవేశించి కౌంటర్ దగ్గరికి వచ్చి డబ్బులు దొంగిలించడం జరిగిందని త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ఎస్సై అశోక్ రెడ్డి అన్నారు.

## హరితహారం మొక్కలు తొలగింపు



**టీ.మీడియా,మే22 ,నసురుల్లాబాద్** :హరితహారంలో భాగంగా మొక్కల పెంపకాన్ని చేపడుతున్న అధికారులు ఎవెన్యూప్లాంటేషన్‌లో విద్యుత్ తీగల కింద మొక్కల్ని నాటుతుండడం విద్యుత్ అధికారులకు సమస్యగా మారుతున్నది. ఉమ్మడి బీర్కూర్, నసురుల్లాబాద్ మండలంలో 9 విడుతల్లో హరితహారంన్ని చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మొక్కల పెంపకానికి నిర్దేశిత లక్ష్యం ఏర్పాటు చేయడంతో, విధిలేని పరిస్థితుల్లో అనాలోచితంగా ఎవెన్యూప్లాంటేషన్‌లో రోడ్డుకిరువైపులా విద్యుత్ తీగల కింద మొక్కల్ని నాటి అధికారులు చేతులు దులుపుకున్నారు. మొక్కలు వృక్షాలుగా మారి విద్యుత్ తీగలకు కొమ్మలు తగులుతుండడంతో గాలిదుమారం వీచినప్పుడు విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాన్ని కలిగిస్తున్నాయి. నసురుల్లాబాద్ నుంచి లింగంపల్లి వెళ్లే రహదారిపై ఉన్న మొక్కలను తొలగించారు. బొమ్మన్ దేవ్ పల్లి చౌరస్తా నుంచి బీర్కూర్ వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న హరితహారం మొక్కలను పెంపకాన్ని చేపట్టారు. గత వారం రోజులుగా ఈదురు గాలులు వర్షం రావడంతో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతూ, విద్యుత్ అధికారులకు పెద్ద సమస్యగా మారడంతో చెట్ల కొమ్మల్ని తొలగిస్తున్నారు. బీర్కూర్ మండల కేంద్రంలో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్లను, కొమ్మల్ని తొలగిస్తుండడంతో హరితహారంలో నాటిన మొక్కలు కనుమరుగవుతున్నాయి. వర్షాకాలానికి ముందే విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చెక్ పెట్టేందుకు, విద్యుత్ తీగల స్థానంలో కవర్ కండక్టర్ విద్యుత్ తీగలు ఏర్పాటు చేస్తే వర్షాకాలంతో పాటు గాలిదుమారమప్పుడు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండి, ప్రజాదనం దుర్వినియోగమయ్యేది కాదని స్థానికులు అంటున్నారు. ఆ దిశలో విద్యుత్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని తెలుస్తున్నది. ఇప్పటికైనా అధికారులు మొక్కలు నాటేముందు తగు జాగ్రత్తలు తీసుకుని మొక్కలు నాటాలని ప్రజలు విన్నవిన్నవిస్తున్నరు.

## రాయితీపై జిలక విత్తనాలు పంపిణీ



**టీ.మీడియా,మే22 ,మోర్తాడ్:** సహకార సంఘం ఆధ్వర్యంలో రాయితీపై రైతులకు జీలుగు విత్తనాలను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారిని లావణ్య బుధవారం తెలిపారు. 30 కేజీల బస్తా 60 శాతం రాయితీపై 1116 రూపాయలకు రైతులకు అందిస్తున్నామని ఆసక్తిగల రైతులు ఆధార్ కార్డు పాస్ బుక్ లో జిలుగ విత్తనాలను తీసుకెళ్లాలని అన్నారు. జీలుగా సాగవలన భౌతిక స్థితి మెరుగుపడి నేల కు నీటిని పోషకాలను నిలుపుకునే సామర్థ్యం పెరుగుతుందని, పచ్చ రొట్ట జీలుగా పైరును పూత దశలో కలియ దున్నడం వలన భూ సాంద్రత పెరుగుతుందని అన్నారు. ఒక ఎకరానికి 12 నుండి 15 కిలోల జీలుగు విత్తనాలు అవసరం ఉంటుందని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి కాశీరాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గొయ్యిలో పడి వ్యక్తి మృతి



**టీ మీడియా, మే 22 ,గోదావరిఖని ప్రతినిధి:** గోదావరిఖని విఠల్ నగర్ కు చెందిన రావుల విజయ్ (47) గొయ్యిలో పడి మంగళవారం రాత్రి మృతి చెందాడు. గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న భవనం ఆవరణలో తీసిన గొయ్యిలో మద్యం సేవించిన రావుల విజయ్ అందులో పడి తలకు తీవ్ర గాయాలై మృతి చెందాడు. సైట్ ఇంజనీర్ చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు.అతని తల్లి రావుల జయశీల బుధవారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఎస్సై బి.సౌజన్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మాదరి భాగ్యరెడ్డి వర్మ జయంతి



**టీ మీడియా, మే 22 ,గోదావరిఖని ప్రతినిధి:** అణగారిన వర్గాల కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నతులు మాదరి భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షురాలు సీనియర్ న్యాయవాది ఏం.వరలక్ష్మి హాజరై మాట్లాడారు. తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 136వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్ లో నిజాం పాలన కాలంలో అణగారిన వర్గాల కోసం విద్యా,సాంస్కృతిక, రాజకీయ చైతన్యం కోసం కృషి చేసిన మహనీయులు అన్నారు. దళిత వర్గాల కోసం అహర్నిశలు పనిచేశారని, రాజధానిలో పాఠశాలు నేలకొల్పి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మధు. జాతీయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, బూడిద మహేందర్, దుబాసి బొందయ్య,కొంద్ర వెంకటేష్, పెరిక రవి, కాజీపేట పోషం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అభిరుచి రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే




**టీ మీడియా, మే 22, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం బసవన్న గడ్డ కొత్తకోట రూట్లో పెద్దమందడి మండలం అమ్మపల్లి మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్ ఏర్పాటు చేసిన అభివృద్ధి రెస్టారెంట్ ను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధి కోసం ఎదురుచూస్తూ తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఉన్నంతలో వ్యాపారాలు చేసే యువకులు పలువురికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.చేసే పనిపై శ్రద్ధ ఉంచి చేస్తే ఎలాంటి పని అయినా మనకు మంచి భవిష్యత్తును ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.రెస్టారెంట్ ప్రారంభించిన మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు చీర్ల సత్యం సాగర్, లక్ష్మి రవి యాదవ్, కృష, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా గన్నపురం సింగిల్ విండో డైరెక్టర్ మండల యువ నాయకులు సాయి చరణ్ రెడ్డి, బొంబాయి మన్నెంకొండ, చుక్క రాజు, అమ్మపల్లి వెంకటేశ్వర రెడ్డి, సత్య శీలా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2 తెలంగాణకు సోనియా

**టి మీడియా, మే 22, హైదరాబాద్ :** కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ జూన్ 2న తెలంగాణకు రానున్నారు. యూపీఏ హయాంలో తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అనంతరం జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పరాజయం పాలైంది. దాదాపు 10 ఏండ్లు తెలంగాణలో కాంగ్రెస్‌కు అధికారం లేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉంటే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీని ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆవిర్భావ దినోత్సవం రోజున సోనియాగాంధీ చేత తెలంగాణ గీతాన్ని ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక గీతాన్ని విడుదల చేయనుంది. "జయ జయ హే తెలంగాణ" అనే గీతాన్ని ప్రముఖ కవి మరియు గేయ రచయిత అందె శ్రీ రచించారు. ఈ గీతాన్ని ఫిబ్రవరి 4 న క్యాబినెట్ అధికారికంగా రాష్ట్ర



గీతంగా ఆమోదించింది. ప్రస్తుత సందర్భాన్ని ప్రతిబింబించేలా గీతంలో స్వల్ప మార్పులను మంత్రివర్గం సూచించింది. దాదాపు 1.5 నిమిషాల నిడివి గల తుది వెర్షన్ అందుబాటులోకి వచ్చింది. ఈ గీతానికి సంగీతాన్ని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి స్వరపరిచారు.

# జాతీయ రహదారులపై టోల్ బాదుడు

## -ఐదు శాతం మేర పెంపు

**-జూన్ ఒకటో తేదీ అర్ధరాత్రి నుంచి అమల్లోకి**

**టి మీడియా, మే 22,ఢిల్లీ:** దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై మళ్లీ టోల్ చార్జీలు పెరగనున్నాయి. ఏటా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి పెరిగే టోల్ చార్జీలు పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో పెంపు వాయిదా పడింది. పెరిగిన టోల్ చార్జీలు జూన్ ఒకటో తేదీ అర్ధరాత్రి నుంచి అమల్లోకి రానున్నాయి. హైదరాబాద్ %-% విజయవాడ జాతీయ రహదారిని బిఓటి పద్ధతిలో విస్తరణ పనులకు అయిన వ్యయాన్ని రాబట్టుకునేందుకు జిఎంఆర్ సంస్థ సిద్ధమైంది. జాతీయ రహదారిపై ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఏపీలోని కృష్ణా జిల్లా చిల్లకల్లు వద్ద ఒకొక్కటి చొప్పున మూడు టోల్‌ప్లాజాలను జీఎమ్మార్ సంస్థ ఏర్పాటు చేసింది. వీటి ద్వారా 2012 నుంచి టోల్‌ఫీజు వసూళ్లను కాంట్రాక్టు సంస్థ ప్రారంభించింది.నేషనల్ హైవే అథారిటీ నిబంధనల మేరకు ప్రతిఏటా ఏప్రిల్ ఒకటో




తేదీన టోల్‌ఫీజు ధరలను పెంచుకునే వెసులుబాటు జీఎమ్మార్ సంస్థకు ఎన్‌హెచ్‌ఏఐ కల్పించింది. అయితే ఈసారి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో టోల్ చార్జీల పెంపును ఎన్నికల సంఘం వాయిదా వేయాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాను ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఏడు విడతల్లో ఎన్నికలు జరుగుతుండగా.. చివరి విడత జూన్ 1న ముగియనుంది. ఆ రోజు అర్ధరాత్రి నుంచి పెరిగిన టోల్ ధరలు అమల్లోకి వస్తాయి.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న హైదరాబాద్-విజయవాడ (65), హైదరాబాద్-వరంగల్ (163) జాతీయ రహదారులపై వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. విజయవాడ -జాతీయ రహదారిపై చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఏపీలోని చిల్లకల్లు(నందిగామ), వరంగల్ హైవేపై బీబీనగర్ మండలం గూడురు టోల్‌ప్లాజాలు ఉన్నాయి. రోజుకు పంతంగి టోల్‌ప్లాజా మీదుగా సుమారు 30 వేలకు పైగా, గూడురు టోల్‌ప్లాజా వద్ద 27వేల వాహనాలకు పైగా రాకపోకలు సాగిస్తుంటాయి. తాజాగా యాదాద్రి జిల్లా పంతంగి టోల్ ప్లాజా వద్ద పెరిగిన టోల్ చార్జీలు ఇలా ఉన్నాయి. కార్లు, జీపులు, వ్యాన్‌లకు రెండు వైపు ప్రయాణానికి రూ.5, చిన్న లారీ 10 టైర్స్ పై10 రూపాయలు పెరిగాయి. వాణిజ్య, భారీ గూడ్స్ లారీలకు రూ.15 రూపాయలు పెరిగింది. మొత్తం ఐదు శాతం మేర టోల్ చార్జీలు పెంచినట్టు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు తెలిపారు.

## రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

**-జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



**టీ.మీడియా,మే22 ,ఆర్మూర్** :ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. మండలం ఫత్తేపూర్ లో సహకార సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్, బుధవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తూ తుది దశకు చేర్చారని అన్నారు. ఇదే స్ఫూర్తితో పని చేస్తూ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరపాలని అధికారులకు సూచించారు. ఆలస్యంగా పంట దిగుబడులు చేతికి అందిన ప్రాంతాల్లో ఇంకనూ సుమారు 23 చోట్ల కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందని, రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి ఎప్పటికప్పుడు నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, ఆర్.ఐలను నియమించి మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటదివెంట జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. అవసరమైతే లారీల సంఖ్యను పెంచాలని, ఇప్పటికే ధాన్యం సేకరణ పూర్తయిన కేంద్రాలలో పని చేసిన హమాలీల సేవలను అవసరమైన కేంద్రాలలో వినియోగించుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రాజాగౌడ్, డీఎస్ఓ చంద్రప్రకాశ్, సివిల్ సప్లైస్ డీ.ఎం జగదీశ్, డీసీఓ శ్రీనివాస్ తహసిల్దార్ గజాన ను తదితరులు ఉన్నారు.

## రామేశ్వరం కెఫే పేలుడు ఎన్ ఐ ఎ కేసు దర్యాప్తు

**-వెలుగులోకి కీలక విషయాలు**




**టి మీడియా, మే 22,బెంగళూరు** :లోని రామేశ్వరం కెఫేలో పేలుడు కేసు దర్యాప్తులో భాగంగా ఎన్ ఐ ఎ ఆంధ్రా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకల్లోని మొత్తం 11 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. ఈ మేరకు ఎన్ ఐ ఎ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. మార్చి 1న జరిగిన రామేశ్వరం కెఫే పేలుడులో పలువురు గాయపడ్డ సంగతి తెలిసిందే. ఆ ఘటన వెనుక మాస్టర్ మైండ్స్ అని భావిస్తున్న ముస్సవిర్ హుస్సేన్ షాజీబ్, అబ్దుల్ మతీన్ తాహాలను కోల్‌కతాలో గత ఏప్రిల్ 12న ఎన్ ఐ ఎ అధికారులు అరెస్టు చేశారు. వారిని ఎంక్వైరీ చేస్తున్నప్పుడు వెల్లడైన వివరాల మేరకు పేలుడుకు సహకరించిన వారి కోసం దేశవ్యాప్తంగా ఎన్ ఐ ఎ జల్లెడ పడుతోంది. ప్రధాన నిందితులకు మరో 11 మంది సహకరించినట్లు వారు పక్కా సమాచారం రాబట్టారు.ఇక ఏపీలోని రాయదుర్గానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సోహైల్‌ను ఎన్ ఐ ఎ అదుపులోకి తీసుకుంది. స్థానిక పోలీస్ స్టేషన్‌లో 7 గంటల పాటు విచారించిన అనంతరం అతడిని బెంగళూరు తరలించారు. రాయదుర్గం వేణుగోపాలస్వామి వీధిలో నివాసముంటున్న రిటైర్డ్ టీచర్ అబ్దుల్‌కు సోహైల్, మథిన్ అనే ఇద్దరు కొడుకులు ఉన్నారు. పెద్దవాడైన సోహైల్ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. సంవత్సర కాలంగా ఇంటి వద్ద నుంచే షిఫ్టులకు అటెండ్ అవుతున్నాడు. గతంలో సోహైల్ బెంగళూరులోని ఓ పీజీ గదిలో ఇద్దరు ఫ్రెండ్స్‌తో కలిసి ఉండేవాడు. రెండు నెలల కిందట రామేశ్వరం కెఫేలో జరిగిన బాంబు పేలుడు ఘటనలో సోహైల్ స్నేహితుడిని ఒక నిందితుడిగా ఎన్ ఐ ఎ గుర్తించింది. అతడితో కలిసి సోహైల్ హైదరాబాద్‌కు వెళ్లేవాడని తెలిసింది. బాంబు పేలుడు ఘటన నిందితుడితో చాలాసార్లు వాట్సాప్‌లో మాట్లాడటం, చాటింగ్ చేయటం వంటివి గుర్తించిన అధికారులు సోహైల్ కదలికలపై ఫోకస్ పెట్టారు. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా రాయదుర్గంలోని తన ఇంట్లో ఉన్నట్లు గుర్తించారు. తెలంగాణలోనూ వికారాబాద్ జిల్లా పూడురుకు చెందిన ఒక యువకుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. 2012లో వెలుగుచూసిన బెంగళూరు కుట్ర కేసులో శిక్షపడ్డ హైదరాబాద్‌కు చెందిన ఒబేద్ ఉర్ రెహమాన్ ఇంట్లోనూ ఎన్ ఐ ఎ సోదాలు చేసింది.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆపన్న హస్తం

**-నేనున్నానంటూ భరోసా**



**టి మీడియా, మే 22,మోత్కూరు :** పేదల కష్ట సుఖాల్లో పాలు పంచుకోవడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముందుంటారు. అభాగ్యలకు ఆర్థికంగా చేయూతనిచ్చి ఆపన్న హస్తం అందిస్తుంటారు. తండ్రిని కోల్పోయిన చిన్నారులకు అండగా ఉంటానంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరొకసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.యాదాద్రి జిల్లా మోత్కూరు మండలం ఆరెగూడెంకు చెందిన దేవర శ్రీశైలం కూలీనాలీ చేసుకుంటూ జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. దేవర శ్రీశైలం ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో శ్రీశైలం కుటుంబం వీధిన పడింది. ముగ్గురు చిన్నారులతో శ్రీశైలం భార్య మమత భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైంది. ఆపన్న హస్తం కోసం ఆమె చేయి చాచినా.. ఎవరూ కనికరించలేదు. శ్రీశైలం భార్య మమత తన పిల్లలతో కలిసి సాయం కోసం స్థానిక ఎమ్మెల్యే మందుల సామ్యేల్ తో కలిసి హైదరాబాద్ లోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి నివాసానికి వెళ్లింది.శ్రీశైలం కుటుంబ పరిస్థితి తెలుసుకుని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చలించి పోయారు. చిన్నారులను ఎత్తుకొని ఓదార్చారు. ఈ కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ముగ్గురు పిల్లలు సాక్షిత, అంజలి, అజయ్ కుమార్ లను తానే చదివిస్తానని, వారు ప్రయోజకులయ్యే వరకు తాను అండగా ఉంటానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. మృతుడు శ్రీశైలం భార్య మమత కుటుంబ పోషణకు రూ. లక్షన్నర ఆర్థిక సహాయాన్ని కోమటిరెడ్డి అందజేశారు. ఏ కష్టం వచ్చినా తనను సంప్రదించాలని మమతకు మంత్రి చెప్పారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డికి మమత కృతజ్ఞతలు తెలిపారు. వీధిన పడిన కుటుంబానికి అండగా ఉన్నందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి స్థానిక కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ ఆర్టీసీ పేరును టీజీఎస్ ఆర్టీసీగా మార్పు

**-అధికారికంగా ప్రకటించిన సంస్థ ఎండీ**



**టి మీడియా, మే 22హైదరాబాద్:**తెలంగాణ ఆర్టీసీ పేరులో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ విషయాలన్ని తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అధికారికంగా ప్రకటించారు. నిన్న టి వరకు టీఎస్ ఆర్టీసీ అని ఉన్న పేరును టీజీఎస్ ఆర్టీసీగా మార్చింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సీఎం రేవంత్ పాలనాపగ్గాలు చేపట్టినప్పటి నుంచి అనేక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు. పరిపాలనలో తనదైన మార్క్ చూపిస్తూ దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఈక్రమంలోనే స్కూటర్లు, కార్లు, ఇతర వాహనాలు కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి టీఎస్ బదులుగా టీజీ అనే అక్షరాలు కేటాయిస్తున్నారు. వారి వాహనాల నంబర్ ప్లేట్ లలో టీఎస్ బదులుగా టీజీ అని రావడం అప్పట్లో చాలా మందిలో కొత్త చర్చకు దారి తీసింది.ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ అయిన ఆర్టీసీ అబ్రివేషన్ లో టీఎస్ ఆర్టీసీకి బదులు టీజీఎస్ ఆర్టీసీ అని కొత్త పేరును తీసుకువచ్చారు. ఈ విషయాన్ని తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అధికారికంగా తెలిపారు. తన ఎక్స్ ఖాతాలో ఈ సందేశాన్ని జోడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు టీఎస్ ఆర్టీసీ పేరును టీజీఎస్ ఆర్టీసీగా మార్చడం జరిగిందన్నారు. ఈ మేరకు అధికారిక ఎక్స్ ఖాతాల పేర్లను తెలియజేశారు. ఇకపై @tgsrtcmdoffice, @tgsrtchq గా సంస్థ మార్చిందన్నారు. ప్రయాణీకులు, ప్రజలు తమ విలువైన సలహాలు, సూచనలతో పాటు ఏవైనా ఫిర్యాదులు ఉంటే మార్చిన ఈ ఖాతాల ద్వారా తమ దృష్టికి సమాచారం తీసుకురావాలని విజప్తి చేశారు. తెలంగాణ ఆర్టీసీ అందిస్తోన్న సేవల గురించి తెలుసుకునేందుకు @tgsrtcmdoffice@tgsrtchq అనే ఎక్స్ ఖాతాలను ఫాలో అవ్వాలని కోరారు.

## టూవీలర్స్ సైలెన్సర్లను మార్పు చేస్తే లైసెన్స్ రద్దు


**-పోలీసులు కీలక ఆదేశాలు.**




**టి మీడియా, మే 22,వరంగల్:**ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేయకూడదు. ఒకవేళ మార్పు చేస్తే వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు బుధవారం సి. పి. ఓ జంక్షన్ వద్ద అధిక శబ్దం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను స్వాధీనం చేసుకుని రోడ్ రోలర్‌తో ధ్వంసం చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు పోలీసులు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నిబంధనలు విరుద్ధంగా.. అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించారు. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన 261కు పైగా సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో ధ్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 73 కాగా కాజీపేట 88, వరంగల్?కు చెందినవి 100 వున్నాయి.అనంతరం ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. అలాగే శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోని ఈ చర్యలకు పాల్పడినట్లు వివరించారు. అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టామన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైన సైలెన్సర్ మార్పు చేస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడమే కాకుండా ఆ వాహనదారుడి లైసెన్స్?ను 3 నెలలపాటు రద్దు చేస్తామని చెప్పారు. ఆ వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. అలాగే తమ మెకానిక్లులు కూడా ఎట్టి పరిస్థితిలో ద్విచక్రవాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని సూచించారు. ఇకపైన సైలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్లపై క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి అరెస్ట్..?

**-ఈవీఎం ధ్వంసం కేసులో ఈసీ సీరియస్..**



**టి మీడియా, మే 22,అమరావతి:**పోలింగ్ రోజు మాచర్లలో ఈవీఎంల ధ్వంసం కేసులో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఇప్పటికే ఆయనను ఏ1గా ఎఫ్ఐఆర్?లో చేర్చారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మే 13న పోలింగ్ నిర్వహిచారు ఎన్నికల అధికారులు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగినప్పటికీ పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈనేపథ్యంలోనే పల్నాడు నియోజకవర్గంలో పెట్రోలు బాంబులతో దాడులు చేసుకున్నారు. ఈ క్రమంలోనే మాచర్ల నియోజకవర్గంలోని రెంటచింతలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లో ఈవీఎంను ధ్వంసం చేశారు స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి. ఈ దృశ్యాలు వెబ్ క్యామ్ లలో స్పష్టంగా రికార్డు అయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కమార్ మీనా సీరియస్ అయ్యారు. విదేశాలకు పారిపోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేశారు. అన్ని ఎయిర్‌పోర్టులను అప్రమత్తం చేసిన ఏపీ పోలీసులు.. పిన్నెల్లి డ్రైవర్, అనుచరుల అరెస్ట్ చేశారు.దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎలాగైనా ఎమ్మెల్యేను పట్టుకోవడం కోసం అటు ఆంధ్ర, ఇటు తెలంగాణ పోలీసులు రంగంలోకి దిగారు. సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ సమీపంలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఓ కంపెనీ గెస్ట్‌హౌస్‌లో తలదాచుకున్నట్లు సమాచారం. ఇప్పటికే పిన్నెల్లి రామకృష్ణపై ఐపీలోని143, 147, 448, 427, 353, 452, 120బి, తోపాటు ప్రజాప్రాతినిధ్య చట్టం, పీడీపీపీ చట్టం, ఆర్పీ చట్టం 131, 135లోని పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.



## బంగ్లాదేశ్ ఎంపీ కిడ్నాప్..

**-కోల్‌కతాలో మృతదేహం గుర్తింపు**

**టి మీడియా, మే 22,కోల్‌కతా :** వైద్యచికిత్స నిమిత్తం బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు వచ్చిన ఎంపీ అన్వరుల్ అజీమ్ అనర్ కొద్దిరోజుల క్రితం అదృశ్యమయ్యారు. ఆయన మృతి చెందినట్లు ఆయన వ్యక్తిగత కార్యదర్శి అబ్దుర్ రవూఫ్ వెల్లడించారు. కోల్‌కతాలోని న్యూటౌన్‌లోని ఖాళీ ఇంట్లో ఆయన మృతదేహాన్ని పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. గత ఎనిమిది రోజులుగా పశ్చిమ బెంగాల్ పోలీసులు, బంగ్లాదేశ్ అధికారులు ఆయన కోసం గాలించారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. బంగ్లాదేశ్ అధికార పార్టీ అవామీ లీగ్ ఎంపీ అన్వరుల్ అజీమ్ చికిత్స నిమిత్తం పశ్చిమ బెంగాల్ వచ్చి.. మే 12న బారానగర్‌లోని తన స్నేహితుడు గోపాల్ బిశ్వాస్ ఇంట్లో బసచేశారు. వెంటనే వస్తానంటూ రెండు రోజుల తర్వాత ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన ఎంతసేపటికీ తిరిగిరాకపోవడంతో స్నేహితుడితో పాటు బంగ్లాదేశ్‌లోని ఎంపీ కుటుంబ సభ్యులు ఫోన్లు చేసినా ఎవరి కాల్స్‌కు ఆయన సమాధానం ఇవ్వలేదు. మే 14 నుంచి ఆయన ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తోందని బిశ్వాస్ కోల్‌కతా పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాటి నుంచి ఆయన కోసం పోలీసులు గాలిస్తుండగా.. ఆయన మృతదేహం లభ్యమైంది. అయితే, అది హత్య అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



## పోచమ్మ పండుగకు హాజరైన ఏఐపిసి స్టేట్ కోఆర్డినేర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, మే 22, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా వనపర్తి మండలంలోని కాశీంనగర్ లో బుధవారం పోచమ్మ పండుగకు హాజరైన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి . కాంగ్రెస్ నాయకులు కాశీంనగర్ గ్రామస్తుడు హన్మంత్ ఆహ్వానం మేరకు ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి గ్రామంలో జరిగిన పోచమ్మ పండుగకు హాజరై పూజలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రెడ్డి, దివాకర్ యాదవ్, దిలీప్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ఎమ్మెల్యే జయ రాములు కి ఘనంగా నివాళులు

**- అఖిలపక్ష ఐక్యవేదిక పిలుపు**

**టీ మీడియా, మే 22, వనపర్తి బ్యూరో :** వనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు జయ రాములు వర్ధంతి సందర్భంగా మే 24న ఘనంగా నివాళులు అర్పించాలని అఖిలపక్ష ఐక్యవేదిక పిలుపు నివ్వడం జరిగింది.బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు సమావేశమై పత్రికాముఖంగా రాజకీయ నాయకులకు, బీసీ నాయకులకు, అభిమానులకు విజ్ఞప్తి చేస్తూ, కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే జయరాములు 39 వర్ధంతి జరపాలని, వారి విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే ముందుకు వచ్చారని, అలాగే జయ రాములు అతిథిగృహం పంచాయతీ రాజ్ శాఖ ఆఫీసు అక్రమించుకుందనీ, దాన్ని మళ్ళీ జయరాములు స్మరకార్థం పునరుద్ధరించాలని ఎం వై ఎస్ సంకల్పంతో 24 మే ఉదయం 10:30 గంటలకు ఎంవైఎస్ ఫంక్షన్ హాల్ లో సదస్సు నిర్వహించడం జరుగుతుందని, దానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి హాజరవుతారని, వారితో పాటు రాష్ట్ర సామాజిక న్యాయ జే.ఏ.సి చైర్మన్ ప్రభంజన్ యాదవ్, బీసీ సమాజ్ ఫౌండర్ సూర్యా రావు , లంబాడి హక్కుల పోరాట రాష్ట్ర నాయకులు డాక్టర్ రాజ్ కుమార్ యాదవ్ వక్తలుగా పాల్గొంటారని వారితోపాటు వివిధ రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులు పాల్గొని ప్రసంగిస్తారని కనుక వనపర్తి విద్యావంతులు మేధావులు వివిధ సామాజిక వర్గ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక పిలుపునిచ్చింది. దానికంటే ముందు ఉదయం ఏడున్నర గంటలకు మరి కుంట సమీపంలో జయరాములు సమాధి దగ్గర నివాళులు అర్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సమావేశంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్, బి సతీష్ కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.